జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 19 | మార్చి | 2025 ◆ పేజీలు : 8

## కరీంనగర్ సీపీకి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**కరీంనగర్ క్రైం,మార్చి 18,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం ను మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయి,కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి.విజయ డేని,వేములవాడ డివిజన్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి,జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా సీపీకి వారు పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో జైలర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు,



### చివరి ఆయకట్టు మంథని వరకు..

# సాగునీరు చేరేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆసుపత్రి మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలి
- తబితం ఆశ్రమ భవన నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సమర్పించాలి
- బాల సదనం పిల్లలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలి
- రామగుండం, పెద్దపల్లి లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి ,మార్చి 18, (ప్రజాజ్యోతి):** చివరి ఆయకట్టు మంథని వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం, పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ప్రస్తుత ఆసుపత్రిలోని అంతర్గత మరమ్మత్తు పనులను, రామగుండం వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమం, తబితం ఆశ్రమం, పెద్దపల్లి మండలం అప్పన్న పేట వద్ద ఎస్సారెస్పీ కాలువ, పెద్దపెల్లి పట్టణంలోని కూనారం రోడ్ సమీపంలో గల బాల సదనం భవనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనుల ఆసుపత్రిలో వస్తున్న రోగులు వారికి అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, ఆస్పత్రి లోపల చేపట్టిన అంతర్గత మరమ్మత్తు పనులను

మిగతా 2 లో...



# కులగణన చారిత్రక నిర్ణయం

### యావత్ దేశం తెలంగాణ వైపు
### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

**గోదావరిఖని, మార్చి 18 (ప్రజాజ్యోతి):** కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఎక్కడలేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో పారదర్శకంగా కుల గణన చేపట్టారని ప్రశంసించారు.ఇదే క్రమంలో అన్ని పార్టీల నిర్ణయం మేరకు అసెంబ్లీలో కులగణనపై క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. కులగణన తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్రలో కులగణనపై ప్రత్యేక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు.తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు.కుల గణన విషయంలో అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పెంపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.




**జగిత్యాల బ్యూరో, మార్చి18, ప్రజాజ్యోతి:** సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో మంగళవారం రోజున రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సకాలంలో ఆయిల్ పామ్ సాగు వివరాలపై రివ్యూ తీసుకున్నారు. రానున్న 25-26 సంవత్సరంలో మన జిల్లాలో 3500, ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సాగుకోసం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ

మిగతా 2 లో...

## ప్రాథమిక ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో, మార్చి 18, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని మంగళవారం రోజున కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ. పి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు



మిగతా 2 లో...

# చివరి ఆయకట్టు మంథని వరకు సాగునీరు చేరేలా చర్యలు





(మొదటి పేజీ తరువాయి...)

వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు అవసరమైన వస్తువుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రామగుండం లోని తబిత ఆశ్రమాన్ని పరిశీలించి తబిత ఆశ్రమంలో ఆగిన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ను ఆదేశించారు.పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్ధవంతంగా




వినియోగించుకోవాలని చివరి ఆయకట్టు మంథని వరకు సాగు నీరు చర్యల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లిలోని బాలసదనం ప్రారంభించిన మూడు నెలల సమయంలోనే 18 మంది పిల్లలు చేరడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బాల సదనంలోని పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పిల్లలు సంతోషంగా గడిపేందుకు వీలుగా అవసరమైన నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, ఈఈ నీటి పారుదల శాఖ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొట్లపల్లిలో కంపు కొడుతున్న మురికి కాల్వలు అనారోగ్యాలతో ప్రజలు పట్టించుకోని అధికారులు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 18:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల మురికి మురికి నీరు చెత్త చెదారంతో నిండి కంపు కొడుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్న సంబంధిత అధికారులు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఏపుగా కలుపు మొక్కలు ఏ పుగా పెరిగి దోమలు వృద్ధి చెంది ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులకు గురికాగా ప్రాంతాకరమైన మలేరియా డెంగ్యూ తదితర రోగాల బారిన పడుతున్నారు కొంతమంది అకస్మాత్తుగా మృతి చెందు తుండగా మరికొందరు వైద్యం కోసం ఆసుపత్రు లకు వెళ్లి ఆర్థికంగా శరీరకంగా నష్టపోవాల్సి వస్తుందని ఈ తంతు ప్రతి ఏటా జరుగుతున్న సంబంధిత అధికారులు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు మురికి కాలువలు బాగు చేయాలని గ్రామస్తులు పలుసార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకునే నాధులే కరువయ్యా రని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్య తీసుకొని మురికి కాలువలను శుభ్రం చేయించి ప్రజలను రోగాల బారినపడకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ వార్షికోత్సవం




**చొప్పదండి, మార్చి 18 (ప్రజా జ్యోతి):** ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఘనంగా పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థుల స్నేహము చిరస్మరణీయం జీవితాంతం గుర్తుంటుందని అన్నారు. పదవ తరగతి మొదటి మెట్టుగా భావిస్తూ వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తద్వారా కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ ఓ శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం విద్యార్థులు అనేక కాంపిటీషన్స్ లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇదే ఉత్సాహంతో పదవ తరగతిలో కూడా మెరుగైన ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్, రాజమౌళి,హరిత, వెంకటే శ్వరరావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగు పెంపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి...)

అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. రానున్న 3 మాసాలలో ప్రతి వ్యవసాయ అధికారి తమ మండల గ్రామాల పరిధిలో ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో 50,ఎకరాల్లో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసుకొవాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా గుర్తించి ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్ కు డీడీ లు కట్టించాలని అన్నారు.ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ సాగు నీరు అందని రైతులకు గుర్తించి రైతులను ఆయిల్ పామ్ సాగుకు డైవర్ట్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,లోహియా కంపెనీ సాంకేతిక సలహాదారులు డాక్టర్ ,రంగనాయకులు టెక్నికల్ అడ్వైజర్ , ఉద్యాన అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



(మొదటి పేజీ తరువాయి...)

సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు. ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆవరణలో ఉన్న పాత భవనాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసుధన్ ఆస్పత్రి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

- ఆర్యవైశ్య సంఘం నాయకులు నటరాజ్, అంజయ్య




**గోదావరిఖని , మార్చి 18 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలోని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని గోదావరిఖని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నటరాజ శేఖర్ ఎన్టీపీసీ అద్యక్షులు రావికంటి అంజయ్య డిమాండ్ చేశారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు.తెలుగుజాతి కోసం పోరాటం చేసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీ రాములు అని,ఆయన పేరును మార్చాలని ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 90 సంవత్సరాలుగా తెలుగు యూనివర్శిటీకి ఉన్న పేరును మార్చి సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ నిర్ణయం ఆర్యవైశ్య జాతిని అవమనపర్చినట్లు గా ఉందన్నారు. రెండు రాష్ట్రాల్లో ఒకే యునివర్సిటీ పేరుంటే పాలన పరమైన ఇబ్బందులు వస్తాయనే కారణం గానే మార్చుతున్నామని చెప్పడం సరి కాదన్నారు. చర్లపల్లి టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు పెడతామనడం మంచిది కాదని, అవసరమైతే చర్లపల్లి టెర్మినల్ కు సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని సూచించారు.ఈ విషయం పై కాంగ్రెస్ పార్టీ పదవులు తీసుకున్న నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, పొట్టి శ్రీరాములు పేరును మార్పు నిరయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుండా రమేష్, ఆర్యవైశ్య సంఘాల ఐక్యవేదిక నాయకులు చిట్టి మల్ల కిషోర్, ముత్యం, మురళీ, అశోక్ రాచర్ల చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిల్లుల ఆమోదం పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం



**చొప్పదండి, మార్చి 18(ప్రజా జ్యోతి):** బీసీ బిల్లు, వర్గీకరణ బిల్లు రెండు బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలొ సంబరాలు నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ,శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు .కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ముద్దం తిరుపతి గౌడ్, వొల్లల కృష్ణ హరి, మునిగల చందు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ ,తోడేటి డేవిడ్, దుస కైలాసపతి, మావురాపు రాములు, దామెర విద్యాసాగర్ రెడ్డి, మారం శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పెద్ది శ్రీనివాస్, చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్,అనుమండ్ల సత్యం,బొడిగే తిరుపతి, చీకట్ల గంగారాజు,యామ తిరుపతి, గర్శకుర్తి సునీత, ఎస్కే మస్తాన్,చిల్ల సంతోష్, జహంగీర్, చాంద్ పాషా, పాషా, కనుమల రాజశేఖర్, భీమయ్య, సోమిడి శ్రీనివాస్, గడమల గంగారం, మచ్చ రమేష్, విజయప్రభ, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపిక



**చొప్పదండి, మార్చి 18 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణానికి చెందిన మంచికట్ల కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 ,జోన్ 3 లో సెలెక్ట్ అయ్యాడు. తండ్రి మంచికట్ల విట్టల్ ఫుట్ వేర్ షాప్ నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడు తూ తన తండ్రి కష్టపడి చదివించాడని, తన ఆశయాలను వమ్ము చేయకుండా కృషి, పట్టుదలతో చదివానని తెలిపారు. గతంలో ఒక్క మార్కు తేడాతో ఉపాధ్యాయ ఉద్యోగం మిస్ అయ్యానని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. కుమార్ ను పద్మశాలి సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, దండే లింగన్న , దూస రాము అభినందించారు.

## విజేతలకు అభినందనలు

**చొప్పదండి, మార్చి 18 ( ప్రజా జ్యోతి):** రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థులు 60 మంది ఇటీవల జరిగిన ఒలింపియాడ్ టెస్టుల్లో పాల్గొన్నారు. కాగా 12 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్ ల తో పాటు మెరిట్ సర్టిఫికెట్ లు ఇంకో ఇద్దరు విద్యార్థులు హయ్యర్ లెవెల్ కి ఎంపికయ్యారు.ఈ విద్యార్థులను, గణిత ఉపాధ్యాయుడు ప్రమోద్ రాజు, సైన్స్ ఉపాధ్యాయురాలు గౌతమి కృష్ణకుమారిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి లు అభినందించారు.

## మాజీ మేయర్ ను సన్మానించిన వెలమ సంఘం సభ్యులు



**కరీంనగర్ టౌన్,మార్చి 18,ప్రజాజ్యోతి:** కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావును మంగళవారం పద్మనాయక వెలమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం జాయింట్ సెక్రటరీ బోయినపల్లి భూపతి రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో కరీంనగర్ సిటీని ఎంతో అభివృద్ధి చేసిన మేయర్ సునీల్ రావును అభినందించి సన్మానించడం జరిగిందన్నారు,పద్మనాయక ఏసీ హాల్ పున నిర్మాణానికి, సంఘము అభివృద్ధికి ఎంపీ,కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ నిధుల నుంచి కేటాయించడానికిని సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వాల శంకర్ రావు,సుంకిశాల. సంపత్ రావు,జూపల్లి మాధవరావు,జోగినపల్లి రాజగోపాల్ రావు, పల్లెపాటి వేణుగోపాల్ రావు, అయిల్నేని సుధాకర్ రావు,తాండ్ర అశోక్ రావు,గండ్ర మంజుల పాల్గొన్నారు.

## సిరిసేడు లో చలివేంద్రం ఏర్పాటు



**ఇల్లందకుంట మార్చి 18 ( ప్రజా జ్యోతి )** ఇల్లంద కుంట మండలం సిరిసేడు గ్రామంలో కొంతమంది యువకులు కలిసి పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభించారు.. ప్రయాణికులకు వివిధ గ్రామాలకు వెళ్ళడానికి ప్రధాన కూడలిగా సిరిసేడు గ్రామం ఉంటుందని, ఇల్లందకుంట జాతరకి వచ్చే భక్తులకు, రైతులకు దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛందంగా ఏర్పాటు చేసినట్లు కొక్కుల దేవేందర్ తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నుల పంపిణీ



**చొప్పదండి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, శ్రీనివాస్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్లుల ఆమోదం పట్ల సంబరాలు



**చొప్పదండి, మార్చి 18(ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించటం పట్ల చొప్పదండి మండలం అర్నకొండలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న, ఆర్ణకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గడమల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఎండల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి

**చొప్పదండి ,మార్చి 18 (ప్రజా జ్యోతి):** అధిక ఉష్ణోగ్రతల వల్ల చొప్పదండి పట్టణ ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఎండలో తిరగవద్దని, వెళ్లవలసి వస్తే టవల్ గాని టోపీలు గానీ ధరించాలన్నారు. డిహైడ్రేషన్ నివారించడానికి ఎక్కువ నీరు తాగాలని, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్నం 12 నుండి మూడు గంటల వరకు పని చేయవద్దని సూచించారు.

## కేసీఆర్ మెప్పు కోసమే గోదావరి గోస పాదయాత్ర

**గోదావరిఖని , మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చేపట్టిన గోదావరి గోస పాదయాత్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మెప్పు కోసమేనని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్,పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు.పాదయాత్రతో ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేదన్నారు. మంగళవారం గోదావరిఖనిలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నది నుండి కేసీఆర్ ఫామ్ హౌస్ ఎర్రవల్లి వరకు చేపపట్టి అక్కడ కేసీఆర్ వినతిపత్రం సమర్పించడం సరైందికాదన్నారు. రామగుండం నియోజకవర్గం లో నీళ్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలిసే విధంగా పాద యాత్రను చేపట్టాలని సూచించారు.ప్రతిపక్ష నాయకునికి వినతి పత్రం ఇవ్వడం ఏం లాభం అని ప్రశ్నించారు.ఈ ప్రాంత ప్రజలను గందరగోళంలో పడే విధంగా బిఆర్ఎస్ నాయకులు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ డి పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్,పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్,పార్టీ కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు నీలం,బిక్షపతి,తోడేటి స్వరూప,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ పాల్గొన్నారు.



## పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి ) మార్చి18:** పదవ తరగతి పరీక్షలకు హాజరుకాబోతున్న విద్యార్థులకు పిఆర్ ఫౌండేషన్ బాసటగ నిలిచింది. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెగడ రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని, బాగా చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎల్లవేళల అండగా పిఆర్ ఫౌండేషన్ ఉంటుందని రమేష్ భరోసా కల్పించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, సలేంద్ర రవి, బద్దిపల్లి స్వామి, మిట్టపల్లి రాజేశం పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంచాలి

- భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం సమర్పణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) , మార్చి 18:** భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఫిబ్రవరి 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగిన 158 వ అఖిల భారతీయ కార్యవర్గ సమావేశంలో భారత ప్రభుత్వం సమర్పించిన ఆదాయ బడ్జెట్ పన్నును బి ఎం ఎస్ సమర్పించింది. ఈ బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగులకు ఉపశమనం లభించింది. కానీ జనవరిలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో గౌరవనీయ ఆర్థిక మంత్రి కి భారతీయ మజ్దూర్ సంఘ్ పలు సూచనలు చేసినప్పటికీ ఆచించినంత విధంగా పూర్తిగా అమలు చేయలేకపోయారు. ప్రస్తుత బడ్జెట్లో 75 లక్షల మందికి పైగా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ 95కు ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఈ సాంకేతిక యుగంలో వెయ్యి రూపాయలతో జీవించడం కష్టతరమైతున్నందున పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారని వర్కింగ్ కమిటీ భావిస్తున్నది. అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజన వర్కర్లు వ్యవసాయ కార్మికులు మైనింగ్ కార్మికులు అసంఘటిత కార్మికులు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఈ క్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ పలు డిమాండ్లు చేసింది.

### భారతీయ మజ్దూర్ సంఘ చేసిన డిమాండ్

ఎంప్లాయ్మెంట్ ప్రావిడెంట్ ఫండ్ 95 యొక్క కనీస వెయ్యి రూపాయల పెన్షన్ నుండి 5000 పెన్షన్ వరకు వెంటనే పెంచాలి మరియు చివరి నెల జీవితంలో 50% డి ఎ పెంచాలి. ఈపీఎఫ్ జీత పరిమితిని 15వేల నుండి 30 వేలకు పెంచాలి. ఈఎస్ఐ జీతం పరిమితిని 21,000 నుండి 42,000 కు పెంచాలి. ప్రభుత్వ ఆస్తుల విక్రయాలపై తక్షణమే నిషేధం విధించాలి. భీమా ఆర్టిక రంగంలో 100% విదేశీ పెట్టుబడులను నిషేధించాలి. స్కీం వర్కర్లకు ప్రభుత్వ.ఉద్యోగులతో సమానంగా జీతం మరియు సామాజిక భద్రత కల్పించాలి. అసంఘటిత కార్మిక రంగానికి బోర్డులను ఏర్పాటు చేసి వాటికి తగిన నిధులను కేటాయించాలి. ఈ పలు అంశాలపై మంగళవారం అదనపు కలెక్టర్ వేణుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్ సింగరేణికాలరీస్ కార్మిక సంఘ్ సెంట్రల్ సెక్రటరీ మాదాసి రవీందర్ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి లు పాల్గొన్నారు.

# ఎస్ సి వర్గీకరణ బిల్లుపై హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి, మార్చి 18 ( ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమో దంపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రా జ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం న్యాయమైన ఎస్ సి వర్గీకరణకు బిఆ ర్ఎస్ పార్టీ మొదటి నుండి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని అన్నారు. మాదిగల సామాజిక ఆర్థిక పరిస్థి తులపై పూర్తి అవగాహన ఉన్న నాయ కుడిగా కేసిఆర్ వర్గీకరణ అంశా నికి మొదటి నుండి సంపూర్ణ మద్దతు తెలి పారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుండి పుట్టిన పార్టీ అని, స్వయం గా కేసిఆర్ ఒక అస్తిత్వ ఉద్యమ నా యకుడిగా వర్గీకరణ అంశంలో మం దకృష్ణ మాదిగ తో పాటు అనేక ఇతర సంఘాలు,సంస్థలు, వ్యక్తులు, మేధా వులు చేసిన పోరాటాన్ని,ఉద్యమాన్ని అర్థం చేసుకొని వారి కార్యాచరణకు ఎల్లప్పుడూ కేసిఆర్ అండగా నిలబడ్డారన్నారు.మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే కొన్ని రాజకీయ పార్టీల అవకాశవాదానికి భిన్నంగా బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ అధికారం లో ఉన్నా లేకున్నా ఉద్యమం నుండి ఈ రోజు దాకా సుమారు 25 సం||లుగా ఈ ఎస్ సి వర్గీకరణ అంశంలో ఒకే స్టాండ్ తీసుకొని మద్దతుఅందించా రని,అందిస్తూనే ఉన్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, బిఆర్ఎస్ అధికారంలో వచ్చిన వెంటనే 29 నవంబర్ 2014 లోనే వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఏకగ్రీవం గా తీర్మానం చేసి కేంద్రానికి పంపిం చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీని స్వయంగా కలిసి తీర్మాణం కాపీలను అందజేసి రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు.ఆ తర్వాత మోడీ ప్రభుత్వ నాన్చివేత ధోరణి ని నిరసిస్తూ వర్గీకర ణ అంశంలో వెంటనే రాజ్యాంగ సవ రణ చేయాలంటూ బి ఆర్ఎస్ ఎంపీ లు అనేక సార్లు పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. తదనంతరం సుప్రీం కోర్టు కు ఎస్ సి వర్గీకరణ అంశం చేరితే సుప్రీం కోర్టు లో ఉన్న వర్గీకరణ కేసులో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంప్లీడ్ అయి అనుకూల వాదనలు వినిపించారన్నా రు. చివరకు ఆగస్టు 1,2024 న సుప్రీం కోర్టు ఎస్ సి వర్గీకరణ చేసే హక్కు రాష్ట్రాల కుంది అని తీర్పు ఇస్తే ఆ తీర్పును బిఆర్ఎస్ పార్టీ వెంటనే స్వాగతించిందని, సమర్థించిందని పేర్కొన్నా రు.ఇప్పుడు కూడా వర్గీకరణ కోసం ప్రభుత్వం చేసే అన్ని సానుకూల నిర్ణయాలకు బి ఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ స్వయంగా తాను ఏర్పాటు చేసిన ఉషా మెహ్రా కమిషన్ చేసిన సిఫారసుల మీద ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా 2004 నుండి 2014 దాకా 10 సం|| లు యు పి ఏ ప్రభుత్వం కాలయాపన చేసిందని విమర్శించారు. వర్గీకరణకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయమంటే 2004 నుండి 2014 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కుంటి సాకులు చెప్పి తప్పించుకుందన్నారు.ఆనాడు ఇక్కడ అధికా రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా వర్గీకరణ విషయంలో కూడా నిర్దిష్ట నిర్ణయం తీసుకోలేదు.10 సం||లు గోడ మీద పిల్లిలాగే వ్యవహరించింది.అందుకే ఎస్ సి వర్గీకరణ కోసం ఆ కాలంలో ఉధృతంగా ఉద్యమం జరిగిందన్నారు.ఆ సందర్భంలో గాం ధీభవన్ ఘటన లో అసువులు బాసిన మాదిగ అమరవీరులను బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి వారి కుటుంబాల కు కేసిఆర్ ఆర్థిక సహాయం అందించిందని తెలిపారు. 2014 నుండి 2024 వరకు 10 సం||లు కేంద్రంలో అధికారంలో ఉండి పార్లమెంట్ లో స్పష్టమైన మెజారిటీ ఉన్నా కూడా వర్గీకరణకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయకుండా బిజెపి ప్రభుత్వం కాలయాపన చేసిందని ఆరోపించా రు.10 సం|| పాటు బిజెపి నాన్చివేత ధోరణి తో లక్షలాది మంది మాదిగ బిడ్డలకు దక్కాల్సిన విద్య,ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ సి వర్గీక రణ పూర్తి అయితే స్థానిక సంస్థల్లో మాదిగలకు, రాజకీయ అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

## హనుమంతుడే ఆదర్శంగా హిందూ సంఘటన జరపాలి

- హనుమాన్ జయంతికి భారీగా తరలిరావాలి..
- యువతకు విశ్వహిందూ పరిషత్ నేతల పిలుపు..



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి( ప్రజాజ్యోతి ), మార్చి18:** హనుమంతుడి శక్తిని ప్రేరణగా తీసుకొని బజరంగి పేరుతో హిందూధర్మ రక్షణ కొరకు బజరంగదళ్ కొనసాగుతోందని నడుస్తుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం అన్నారు. హనుమాన్ జన్మదినం సందర్భంగా ఏప్రిల్ 1న జిల్లాకేంద్రంలో నిర్వహించబోయే హనుమాన్ విజయయాత్ర కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా ముఖ్యకార్యకర్తల సమావేశం, గోడప్రతులను మంగళవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సనాతన హిందూధర్మం తిరిగి పునర్వైభవ స్థితిని పొందడంలో భాగంగా విశ్వవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందన్నారు. ఇతర దేశాల్లో హిందువుల వేడుకలు ఘనంగా జరగడం, కుంబమేళాలో అనేక దేశాలకు చెందిన ప్రముఖులు పుణ్యస్నానాలు ఆచరించడం ఇందులో భాగమేనన్నారు. అనేక యేళ్ళుగా ప్రాణాలకు తెగించి విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ వంటి సంస్థల్లో పనిచేస్తున్న యువకుల త్యాగఫలితమే నేటి సనాతనధర్మమని అభిప్రాయం వ్యక్తం చేశారు. హనుమాన్ విజయయాత్రలో భాగంగా పెద్దపల్లి పట్టణాన్ని కాషయమయం చేసేలా హిందువులు శోభయాత్రలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి కొట్టె మహేందర్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్, వేల్పుల రమేష్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను, పొలం మహేష్, రైతు రాకేష్, గాండ్ల అభిరామ్, గుమ్మడి వంశీ, అఖిల్, గుమ్మడి సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భార్య కోసం రోడ్డు పై అర్ధనగ్నంగా నిరసన తెలిపిన భర్త



**హుజురాబాద్ రూరల్ , మార్చి 18( ప్రజా జ్యోతి):** తన భార్య తన దగ్గరికి రావడం లేదని భార్యను తన ఇంటికి పంపాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ముందు అర్ధ నగ్నంగా నిరసన తెలిపాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘర్షనగర్ కి చెందిన గుంజే రాజు అనే యువకుడు హుజురాబాద్ కు చెందిన సంపంగి దుర్గయ్య – నీలమ్మలు కూ తురుతో వివాహం జరిగిందని, తన భార్యను వారు తనతో పంపడం లేదని, ఇబ్బంది పెడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. హఠాత్తుగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న రాజుకు ఏఎస్ఐ కమల, పోలీసులు నచ్చ చెప్పిన వినకపోవడంతో, చివరికి బలవంతంగా రోడ్డుపై నుండి పక్కకు లాగి స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించి అత్తమామలను, భార్యను రప్పించే పనిలో పడ్డారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**జమ్మికుంట, మార్చి18 ( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం గండ్ర పల్లి గ్రా మంలో గండ్ర పల్లి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదారపు రాజేశ్వరరావు తల్లి రాధమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా గాదె ప్రభాకర్ పటేల్ మృతు రాలి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానిక మనో ధై ర్యాన్ని కల్పించారు.అనంతరం 50 కిలో బియ్యం అందజేశారు.. గండ్ర పల్లి శా శ్వత ఫౌండర్ పుల్లయ్యగారి లింగారావు 2,000 రూపాయలు అందజేశారు.

# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు
- రామగుండం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి) , మార్చి- 18 :** సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ) ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్ , ఇంగ్లీష్ మీడియం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఎ.ఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ విద్యార్థుల ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్ధ్యాలను పెంచేందు కు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన పెద్దప ల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ. విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఎ.ఐ ను వినియోగించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కం ప్యూటర్లను ఏర్పాటు చేస్తారని, వెనుక బడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాల బోధిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏ.ఎం.ఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు...రాష్ట్ర ప్రజలను దోచేపరిపాలన

- కాంగ్రెస్ పై తిరుగుబాటు మొదలైంది
- గోదావరి గోసతో కాంగ్రెస్ పతనం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి, చందర్





**పెద్దపల్లి జిల్లాప్రతినిధి( ప్రజాజ్యోతి) మార్చి18:** రాష్ట్రంలో ప్రజలను దోచే పరిపాలన కొనసాగుతోందని, గోదావరి గోస మహాపాదయాత్రతో పాలక కాంగ్రెసు ప్రభుత్వంలో వణుకు ప్రారంభమయ్యిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మహా పాదయాత్ర రెండవరోజు సందర్భంగా మంగళవారం బందంపల్లి స్వరూప గార్డెను నుండి కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉత్తర తెలంగాణ సాగునీటి వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను అరిగోస పెడుతోందని ఆరోపించారు. మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందని చందర్ అతెలిపారు. ఎండిపోయి నెర్రెలువారిన గోదావరి నదితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి రైతుల కన్నీళ్లను తుడిచారని గుర్తు చేశారు.అయితే కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై అపవాదులు వేస్తూ, ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలని చూసే ప్రయత్నాలు వికటించాయని మండిపడ్డారు. కాళేశ్వరమంటే మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌజులు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెంట్స్, 141 టీఎంసీల కెపాసిటీ గల 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని చందర్ వివరించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతులు పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాలన చేతకాని కాంగ్రెస్ సీఎం..

ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి పాలన చేతకాక తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని చందర్ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని, ప్రజల చేతిలో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు, ఎడారిగా మారిన విధానాన్ని ప్రజలకు వివరించే విధంగా 180 కిలోమీటర్ల యాత్ర సాగుతుందన్నారు. గోదావరి నుండి ఎర్రబెల్లి వరకు ఈనెల 22వరకు కొనసాగే పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు గంట రాములు, రఘువీర్ సింగ్, బొడ్డు రవీందర్, పెంట రాజేష్, దాసరి ఉష, బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్, ఫహీమ్, వాహిద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, పాక్స్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు, మహబూబ్, గుర్రం అనిల్ కుమార్, అఫ్జల్ బాబా, కుక్క మనోజ్, సంతోష్, సల్లులతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ అబార్షన్లు చేస్తున్న స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ లు సస్పెండ్

- స్కానింగ్ మిషిన్, ఆసుపత్రి సీజ్ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి 18:** సోమవారం రాత్రి ధర్మారం లోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ నందు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లు చేయుచున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా వైద్య మ ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి . అన్నా ప్రసన్న కుమారి డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా నర్సింగ్ హోమ్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ( గర్భస్థ శిశువు లింగ ఎంపిక నిషేధిత చట్టం) నిబంధనలు సరిగా పాటించని కారణంగా ఆసుపత్రిని స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ లను సస్పెండ్ చేసి, స్కానింగ్ మిషిన్ మరియు ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేయడం జరిగిందని. ఈ నర్సింగ్ హోమ్ కు 9 బెడ్స్ తో నడుపుటకు అనుమతి ఉండగా 25 కంటే ఎక్కువ బెడ్స్ తో నడుపుచున్నారు. ఈ ఆస్పత్రిలో పునర్నిర్మాణ పనులు అనగా సివిల్ వర్క్స్ నడుచుచుండగా అదే అపరిశుభ్రమైన వాతావరణంలో ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. కనీస పేషెంట్ భద్రత కూడా తీసుకోవడం లేదు. సరిగా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ చేయడం లేదు మరియు చట్ట ప్రకారం రెండు సంవత్సరముల వరకు గర్భిణీలకు స్కానింగ్ చేసిన వివరాలను జాగ్రత్త పరచవలసి ఉండగా అలా చేయడం లేదు. డా. లావణ్య, గైనకాలాజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేసే అర్హత ఉండగా వారితో పాటు అర్హత లేకున్నా డా శ్రీనివాస్ , ఎం. బి. బి. ఎస్. కూడా స్కానింగ్ చేస్తున్నాడు. డా. లావణ్య వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. వీరికి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదు. స్కానింగ్ రికార్డులకు, ఫామ్ –ఎఫ్ లకు మరియు ఒ.పి. రిజిష్టర్ లో ఉన్న వివరాలకు పొంతన కలవడం లేదు. ఇలాంటివి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లను నిర్వహించుచున్నారు అనుటకు అస్కారం కలుగుచున్నవి. అనుమతి లేని డాక్టర్ లు కన్సల్టేంట్ గా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఆసుపత్రి గతంలో నోటీసు ఇచ్చినను, సరి చేసుకోకుండా అలానే కొనసాగుచున్నది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నడుపు తున్నందున ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను సస్పెండ్ చేసి, సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక పోలీస్ లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మేరు కులస్తుల సభను విజయవంతం చేయండి

- మేరుకులస్తుల పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గూడూరులో రవికుమార్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి , మార్చి 18:** ఈనెల 23 న అనగా ఆదివా రం రోజు ఉద యం 11 గంటలకు బీసీ సాధి కారిక భవన్ హనుమాన్ టిక్కిడి కోటి హైదరాబాద్ తలపెట్టిన మేర కుల మహాసభకు మేర కుల స్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్ద పల్లి జిల్లా కన్వీనర్ గూడూరి లవ న్ కుమార్ మంగళవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క అధ్యక్ష కార్యవర్గం యొక్క పాలన సమయం రెండు(2) సంవ త్సర ములు పూర్తి అయి నందున కార్యవర్గ సభ్యుల యొక్క అభిప్రాయంతో కొత్త కమిటీ ఏర్పాట కొరకు జేఏసీ కార్యవర్గ కమిటీ తేదీని ప్రకటించబోతున్నట్టు తెలిపారు. కావున మేరు జేఏసీ. జిల్లా కన్వీనర్లు రాష్ట్ర కో–కన్వీ నర్లు కార్యవర్గ సభ్యులు అందరూ కూడా హాజరుకావాలని కోరారు.

# హుజురాబాద్ లో ముగిసిన రాష్ట్ర స్థాయి సీనియర్ హాకీ పోటీలు



**హుజురాబాద్ రూరల్ మార్చి 18 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం రాష్ట్ర స్థాయి 8వ సీనియర్ పురుషుల హాకీ పోటీలు ఘనంగా ముగిశాయి. ఉత్కంఠగా జరిగిన ఫైనల్ పోటీలో మెదక్ జిల్లా జట్టు విన్నర్ గా, రన్నర్ గా నిజామాబాద్ జిల్లా జట్టు నిలిచింది. హైదరాబాద్ జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచింది. టోర్నమెంట్ ముగింపుకు ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేక రకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని, రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్యా, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, మైదానాలకు సరిపడా నిధులు ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. హుజురాబాద్ క్రీడా మైదానాన్ని టర్ఫ్ కోర్టు ఏర్పాటయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ, హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ లు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మూడు రోజుల పాటు టోర్నమెంట్ నిర్వహించిన టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజేంద్రప్రసాద్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్,s కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ కార్యదర్శి భీమ్ సింగ్, తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణి, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ టి. శ్రీనివాస్, పీటీలు శ్యాం సుందర్, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, రవి కుమార్, రిటైర్డ్ పిటి లు కొన్ని రాజిరెడ్డి, పుల్ల పవన్ కుమార్, ప్రభాకర్, తిరుపతి, సజ్జు, సాయి కృష్ణ, రాజేష్, కె. రాజేష్, విక్రం, వినయ్, సాంబరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ బోనాల పండుగకు 30, వేలు ఆర్థిక సహాయం

- **మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 18:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణు క ఎల్లమ్మ దేవత బోనాల కార్యక్రమానికి హార్దిక సహాయంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పంపించిన 30 వేల రూపాయలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మంగళవారం రోజున గౌడ కులస్తులకు అందజేశారు గౌడ కులస్తులు ఆర్థిక సహాయం పంపించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు కు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డొంకెన మొగిలి మాజీ ఎంపిటిసి సాధన వీణ కొమురయ్య గౌడ సంఘం అధ్యక్షుడు ఇల్లందుల రాములు గౌడ్ ఉపాధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్ గౌడ్ మాజీ అధ్యక్షుడు కోడూరి శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం నాయకులు అరెల్లి కుమారస్వామి కాసారపు సదానందం గౌడ్ కోడూరి చిన్న శ్రీనివాస్ నారగోని లక్ష్మణ్ ఆరేల్లి తిరుపతి గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

**సుల్తానాబాద్, మార్చి18 (ప్రజా జ్యోతి):** 15 నెలల కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు పాలనకు ప్రజలు చమర గీతం పాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. మంగళవారం ఎల్లం పల్లి ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురవు తుందని నిరసనగా కోరుకంటి చందర్ మహా పాదయాత్ర కు బయలుదేరి వెళ్లగా, సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోరు కంటి చందర్ పాదయాత్రగా తన అనుచరులతో బయలుదేరి సుల్తా నాబాద్ కు చేరుకోగా మాజీ ఎంపీపీలు పొన్నమనేని బాలాజీ రావు, పాల రామారావు, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు దీకొండ భూమేష్, సూర శ్యామ్, పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జరిగిన సమావే శంలో కోర్ కంటి చందర్ మాట్లాడుతూ ఆచరణకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 15 నెలల కాలంలో



ఎలాగైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను అబాసు పాలు చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు నాసిరకంతో నిర్మాణం చేయడంతో కృంగిపోయిందన్న అపవాది వేసి, 15 నెలలుగా నిండుకుండలా ఉన్నటువంటి ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎండబెట్టి ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి త్రాగునీరు సాగునీటికి ఇబ్బంది లేకుండా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రికి కేసీఆర్కే దక్కిందన్నారు. నేడు గోదావరి ఎండిపోవడంతో ప్రజలకు త్రాగునీటితో పాటు వేల ఎకరాల సాగునీరు అందకుండా పోయే దుర్మార్గపు పరిపాలన రాష్ట్రంలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయక చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం గా గుర్తించేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అన్ని హామీలు అమలు చేయలేమని ఒప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సేఫ్గా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేయడం దేనికి నిదర్శనమని కోరు కంటి చందర్ నిలదీశారు. పింఛన్లు పెంచుతామని ఇప్పటివరకు ఏ ఒక్క పింఛన్ పెంచిన దాఖలాలు లేవని కనీసం ఉద్యోగులకు జీతాలేయలేని దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిఖని నుండి కొండపోచమ్మ సాగర్ వరకు తన యొక్క పాదయాత్ర కొనసాగుతుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను కలిసి ముగింపు పలుకుతామని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తిరిగి సీఎంగా కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కోరుకుంటూ చందర్ తన ఆశాభావాన్ని ప్రజల ఆలోచనలను తెలిపారు. ఈ పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ పతనం తప్పదని, కోరు కంటి చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బాలాజీ రావు, పాల రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, మహిళ నాయకురాలు దాసరి ఉష, మాజీ కౌన్సిలర్లు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, తిరుపతి, పసిడ్ల సంపత్,యువ నాయకులు కణవేన సతీష్, మాజీ సర్పంచులు రాజు, శ్రావణ్, గుడుగుల సతీష్, బండి సంపత్, ఆరేపల్లి సరేష్, మియాపురం శ్రీనివాస్, గాజుల అరుణ్, గొట్టం మహేష్, కాంపల్లి రాజు. మాజీ ఎంపిటిసి గుర్రం సంపత్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సాజిద్, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జ్ మహమ్మద్ రఫీక్, వహీద్ తో పాటు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మానవ మనుగడకు ప్రకృతే ఆధారం

- **ఎస్సార్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ**




**జమ్మికుంట, మార్చి18, ( ప్రజాజ్యోతి ):** ప్రకృతి, పర్యావరణం పైనే మానవ మను గడ ఆధారపడి ఉందని కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాల పిన్సిపాల్ డా.కె. రామ కృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో తెలుగు, ఆంగ్లం విభా గం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన "భారతీయ సాహి త్యంలో పర్యావరణ పరికల్పన అనే అంశంపై మంగళవారం ఏర్పాటు చేసిన రెం డు రోజుల జాతీయ స్థాయి సెమినార్ కు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారం భించారు. అనంతరం సావనీర్ పుస్తకం ను ఆవిష్కరించారు. ఈ సెమినార్ కు వివిధ జిల్లాలకు చెందిన 82 మంది అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి లేకుండా మానవ మనుగడ కష్టమన్నారు. ప్రకృతి పర్యావరణం పై వందల సంఖ్యలో కవులు, రచయితలు రచనలు చేశారన్నారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా చిప్కో, నర్మదా బచావో వంటి ప్రజా ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. పర్యావరణ విధ్వంసం ఎలా జరిగిందో కవులు, రచయితలు తమ రచనలలో ప్రతిభింబించార న్నారు. పర్యావరణ సమతౌల్యం లోపిస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమా దమన్నారు. ప్రకృతి వల్లే వర్షాలు కురిసి, పచ్చదనం ఏర్పడి, పంటలు పండుతున్నాయన్నారు. ప్రకృతిని ఆరాధించే సంస్కృతి గల గొప్పదేశం భారతదేశమ న్నారు. పర్యావరణ లోపం వల్లనే అకస్మాత్తుగా ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల క్యాన్సర్ వంటి అనేక రోగాలు వస్తు న్నాయన్నారు. పచ్చదనం, పర్యావరణం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి మొక్క లు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ ఐ టి కళాశాల అసో సియేట్ ప్రొఫెసర్ ఎం.రాజావిశ్వనాథం, హుజరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. ఇందిరాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, శ్రీనివాస్, అధ్యాపకులు డా.గణేష్, డా.రాజేంద్రం, కిరణ్ కుమార్, డా.రవి, పి.శ్రీనివాస్ రెడ్డి, డా. ఉమాదేవి, రాజకుమార్, అరుణ్ రాజ్, సాయికుమార్, ప్రశాంత్, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధి కై కృషి

- **గ్రంథాలయ చైర్మన్ మల్లేశం**

**హుజురాబాద్ రూరల్ మార్చి 18 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ గ్రంథాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయంను ఆయన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పాఠకులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. గ్రంథాలయంలో బాత్రూం లు లేక వచ్చిన పాఠకులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం చైర్మన్ మల్లేశం మాట్లాడుతూ 1994లో అప్పటి రాజ్యసభ సభ్యులు వి. రాజేశ్వరరావు భవనం నిర్మించారని, తిరిగి ప్రణవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తెప్పించి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, లైబ్రేరియన్ కనక లక్ష్మి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, గంట కిరణ్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్, మిడిదొడ్డి శ్రీనివాస్, అప్సర్, తౌసిఫ్, ప్రజా సంఘాల నాయకుడు వేల్పుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు భరోసా.....

రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి గ్రంథాలయ సంస్థ తరఫున ఎలాంటి సహాయం అయిన అందించి భరోసా అందిస్తానని గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు లు హామీ ఇచ్చారు. హుజురాబాద్ హైస్కూల్ గ్రౌండ్ లో ఉన్న పెన్షనర్స్ భవన్ ను సందర్శించి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు ఉస్మాన్ భాష, విష్ణుదాస్ గోపాలరావు, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి

## కలెక్టర్ బి.సత్య ప్రసాద్





**జగిత్యాల బ్యూరో, మార్చి18, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల లోత్తునూరు గ్రామం మరియు వెల్గటూర్ మండలం కుమ్మరపల్లి గ్రామంలో డి-64 , డి-53 డిస్ట్రిబ్యూటరీ టైలింగ్ కెనాలను సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం రోజున పరిశీలిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కెనాల్ ఆవరణలోని ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని దాని కోసం కావాల్సిన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఎన్ ఆర్ ఈ జి ఈ ఏస్ నుంచి కావలసిన నిధులు మంజూరు చేస్తాము అని అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధను, ఇరిగేషన్ ఈ,ఈ ఖాన్ ,తహాశీల్దారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అజాగ్రత్తగా వాహనం నడిపిన కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష,9000 రూపాయల జరిమాన

- గాయపడిన బాధితులకు 30000 రూపాయల పరిహారం

**జగిత్యాల బ్యూరో, మార్చి18, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కొడిమ్యల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పోతర్ల రవి అనే వ్యక్తి 15-5-2019 రోజున ఉదయం 7 గంటలకు తన కుమారునితో కలిసి ద్విచక్ర వాహనం పై వేములవాడ కు బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి అదే రోజు ఉదయం 10 గంటలకు వస్తున్న సమయంలో నల్గొండ గ్రామం టెంపుల్ మలుపు వద్ద ఎదురుగా వేములవాడ కు వెళ్తున్న మ్యాకాల అంజయ్య ద్విచక్ర వాహనం ను అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి వీరిని ఢీకొట్టగా బండి నడుపుతున్న పోతర్ల రవి, అతని కుమారునికి గాయాలు కావడం జరిగింది ఇట్టి విషయం గురించి పోతర్ల రవి కొడిమ్యల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ సతీష్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి వినీల్ కుమార్ సెకండ్ అడిషనల్ జే ఎఫ్ సి ఏం నిందితుడికి 6 నెలల జైలు శిక్ష,9000/- వేల రూపాయల జరిమాన విధిస్తూ,గాయపడిన బాధితులకు 30,000/- వేల రూపాయల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చారు.

# మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునికి 7 రోజుల జైలు శిక్ష

- 15,000/- వేల రూపాయలు జరిమానా

**జగిత్యాల బ్యూరో, మార్చి18, ప్రజాజ్యోతి:** కొడిమ్యాల పోలీ స్ స్టేషన్ పరిధికి చెందిన ఆడువాల నాగరాజు అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు బెదిరింపులకు గురి చేసినం దుకు నిందితుని పై 2017 సంవత్సరంలో అప్పటి ఎస్సై కిరణ్ కుమా ర్ కేసు నమోదు చేయగా మంగళవారం నాడు నిందితునికి ఏడు రోజుల జైలు శిక్ష 15 వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ తీర్పునిచ్చారు.

# సన్మానం



**కొడిమ్యాల,మార్చి 18 , (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మార్గం ఆదిత్య ఇటీవల తెలంగాణ పత్రిక దినపత్రిక తెలంగాణ స్టేట్ నెట్వర్క్ ఇంచార్జిగా నియమితులైన సందర్భంగా కొడిమ్యాల మండల పాత్రికేయులు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పాత్రికేయులు ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కంచర్ల గంగాచారి,బర్ల నరేష్, కొందూరి ప్రవీణ్,కొత్తూరి పవన్,బల్ల చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల మార్చి 18 ప్రజజ్యోతి ప్రతినిధి:** గత ముప్పై సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 2025 ఎస్సీ వర్గీ కరణ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బిల్లుకు సహ కరించిన ప్రతిపక్ష పార్టీలకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువ జన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కోరుట్లలోని టిపిఎస్ జేఏసీ కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను అమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు తెవడం దానికి చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఉద్యమకాలంలో మరణించిన మాదిగ ఆమరవీరుల కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లలో, రాజీవ్ యువవికాస్ లో మొదటి ప్రాధాన్యత ఇవ్వ నున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని పేట భాస్క ర్ తెలిపారు. ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాల నియామకాలతో పాటు అన్ని రంగాల్లో వర్గీకరణ అమలు జరుగుతుందన్నారు. వర్గీకరణ పోరాటంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కృషి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని, ఎమ్మార్పీఎస్ మొదటి తరం ఉద్యమ నాయకులతో పాటు ప్రస్తుత నాయకులు, ఎస్సీ వర్గాలకు పేట భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ సంబరాలు



**కొడిమ్యాల,మార్చి 18,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం పొందడం పట్ల,స్వయం ఉపాధి వైపు యువతను ప్రోత్సహించేందుకు గాను ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,నాయకులు గాజుల శంకర్ గౌడ్,అంతడుపుల జలంధర్,లింగాల అజయ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో లక్ష్మి వెంకటేశ్వరా దక్షిణ దిగ్యాత్ర

- పోలీస్ స్టేషన్ లో లక్ష్మి వెంకటేశ్వరుడినికి పూజలు.



**ధర్మపురి (మార్చి 18)ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి వారి దక్షిణ దిగ్యాత్రను మంగళవారం సాయంత్రం పోలీస్ లు, ఆలయ కమిటీ చేర్మెన్, సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దక్షిణము దిక్కు స్వామి విహారయాత్రకు బయలు దేరాగా ధర్మపురిలో వెంకటేశ్వరుడి దక్షిణ దిగ్యాత్ర ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దక్షిణంవైపు స్వామివారు విహారయాత్రకు బయలుదేరే కార్యక్రమాన్ని దక్షిణ దిగ్యాత్రగా ఉత్సవమూర్తులను సేవలపై ఉంచి మంగళ వాయిద్యాలతో దక్షిణ దిశలో గల పోలీస్టేషన్ కు తీసుకు వచ్చి పోలీసు అధికారులు వారి కుటుంబ సభ్యులు,పట్టణ మహిళలతో కలిసి మంగళ హారతులతో స్వాగతం పలికినారు.ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి,సర్కిల్ యస్ ఐ లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, ఉమా సాగర్, సతీష్ కుమార్,పోలీస్ సిబ్బంది స్వామి వారల సేవలను తమ బుజాలపై ఎత్తికొని ఆలయం నుండి పుర విధు లగుండా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ప్రత్యేకంగా వేదిక ను ఏర్పాటు చేసి వేదిక పై ఆసిన్నులు గవించినారు.అనంతరం పోలీస్ స్టేషన్లో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆలయ చేర్మెన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం,మంత్రులు, విప్ చిత్రపటాలకు పాలాభిషేకం



**ధర్మపురి (మార్చి 18) ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారు.మంగళవారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం-ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలుపుతూ షమీం అక్తామ్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుం డా ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం.59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుంది.అలాగే గత ముప్పై ఏళ్ళ సుదీర్ఘ పోరాటానికి ముగింపు పలికిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్-ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మి కుమార్ కి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చినారు. స్వీట్ల పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి,ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్,రామ్దేని మొగిలి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కట్ట భువనేశ్వర్,దాసరి పురుషోత్తం,ఓజ్జల లక్ష్మణ్, గాజు సాగర్,లక్ష్మణ్,శ్రీధర్, బత్తి నరేష్,రంగ అశోక్,జంగిల్ ప్రభాకర్,పెంట మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదోవ రోజు అన్నదానం

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**ధర్మపురి రూరల్ (మార్చి 18) ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 13 రోజులపాటు జరిగే అన్నదాన కార్యక్రమంలో మంగళవారం 8వ రోజు అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా జరిగింది దీనికి గాను సహకారాన్ని అందిస్తున్న స్థానిక వర్తక వ్యాపారులు,రైస్ మిల్లర్లు, స్వచ్ఛంద సేవకుల,భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ సలహా సూచనల ను అనుసరించిఆర్యవైశ్య నేతలు సాయిని శ్రీనివా స్,జక్కు దేవేందర్, రంగ శంకరయ్య,గునిశెట్టి రవీందర్, రంగ నారాయణ, రంగ హరినాథ్,కొండ వినయ్,ఉత్కూర్ సత్తయ్య, చాడ శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని ఎనిమిదవ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు

## అత్యంత వైభవంగా తిరుకళ్యాణ మహోత్సవం



**కోరుట్ల మార్చి 18 ప్రజజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ స్వామి తిరుకళ్యాణ మహోత్సవం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీ రామాచార్యుల వైదిక నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యారాదన, శాత్తుముత్తై శాంతి పాఠం, చతుస్థానార్చన, నిత్య హవనం,పంచసూక్తవనం, పూర్ణాహుతి పుజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజ్ఞచార్యులు సముద్రాల శ్రీ రామాచార్యులు మాట్లాడుతూ భక్తులు శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ స్వామి తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, బాలాజీ స్వామి, వరుణ్ వాసుదేవాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పెరంబదూరి శ్రీనివాస్, మర్రిపల్లి రంగాచార్యులు, ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు, బూరుగు తిరుమల్ గాయత్రీ దంపతులు, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఉప్పులూరి రాఘవులు, పడాల వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్ పరిసర గ్రామాల ప్రజలు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాని యువత వినయోగించుకోవాలి

**మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 18, ప్రజా జ్యోతి :** పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసం లో కోరుట్ల నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది..దీనిలో కనీసం 60 % -80% సబ్సిడీ కూడా అందిస్తోంది. కావున కోరుట్ల నియోజకవర్గ యువత ఈ పథకం ఈరోజు నుండి ప్రారంభం అయినా సందర్భంగా అందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు ముద్దం ప్రశాంత్, జీదుల శ్రీలోక్,యండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు









**కోరుట్ల మార్చి 18 ప్రజజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులను ఆకర్శించడానికి పాఠశాల బృందం చేస్తున్న కృషిని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అంజమ్మ ప్రశంసించారు. జిల్లా విద్యాధికారి కె.రాము పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల చిత్ర మాలికను ఆవిష్కరించారు. పదవ తరగతి విద్యార్థులతో ఛాయా చిత్రం దిగి, 100 శాతం ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, మండల విద్యాధికారి గంగుల నరేషంలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు మాట్లడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతీ దినం నూతనంగా నిర్వహించడం, ప్రతీ పోటీని ఛాలెంజ్ గా తీసుకోవడం, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడం వల్ల ఉపాధ్యాయులు, సిబ్బంది కృషితో వార్సికోత్సవం విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్ధిని విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల చెంతకే భద్రాద్రి రాముడి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు



**కోరుట్ల మార్చి 18 ప్రజాజ్యోతి ప్రతినిధి:** శ్రీ భద్రాద్రి సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే ఆర్టీసీ అందజేస్తుందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. మంగళవారం కోరుట్ల డిపోలో తలం బ్రాల బుకింగ్ రశీదు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం డిపో మేనేజ ర్ మాట్లాడుతూ రాములోరి ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కోసం భక్తులు కోరుట్ల బస్టాండ్ లోని కార్గో కార్యాలయం, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జి క్యూటివ్ రమేష్, ఏజెంట్ ల వద్ద 151/-లు చెల్లించి బుకింగ్ రసీదును పొం దాలని తెలిపారు. సీతారాముల కళ్యాణ అనంతరం భక్తుల ఇండ్ల వద్దకే తలం బ్రాలను అందజేస్తామన్నారు. స్వామి వారి కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రీరాముడి ఆశీస్సులను పొందాలని తెలి పారు. శ్రీ భద్రాచలం రాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకోవడం కోసం 9154298572, 9959105928, 9705875757 చరవాణి నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. డిపో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ అసైన్డ్ భూముల వ్యవహారంలో కీలక పరిణామం



**జగిత్యాల, మార్చి18, ప్రజాజ్యోతి:** జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ గ్రామం లో 13 ఎకరాల 21 గుంటలు అక్రమ పట్టాలు రద్దు 90 ఎకరాల కు పైగా అసెండ్ భూమిని చట్ట విరుద్ధంగా నిబంధనలు ఉల్లాంఘించి పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని కలెక్టర్ కి తహసిల్దార్ నివేదిక 13 ఎకరరాల 21 గుంటల అక్రమ పట్టాలు రద్దు చేస్తూ రూరల్ ఎంఆర్ఓ శ్రీనివాస్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు నర్సింగాపూర్ లోని సర్వేనెంబర్ 437, 251 లోని అసైన్డ్ భూములను ధరణి పోర్టల్ లో అక్రమంగా పట్టాలు చేసుకున్న 15 మందికి **నోటీసులు...** 13.21ఎకరాల భూమిని రద్దు పరచి ప్రభుత్వ అధీనం 251 సర్వే నెంబర్లలో 19.7 ఎకరాలు, 437 సర్వే నెంబర్ లో 71.13 ఎకరాల భూమి చట్ట విరుద్ధంగా నిబంధనలు ఉల్లంఘించి పహానిలో ఎంట్రీ చేసినట్లు గుర్తించిన అధికారులు భూములు తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఉన్నతాధికారులకు తహశీల్దార్ నివేదిక సమర్పించారు ముగ్గురు రైతులు స్వచ్ఛందంగా 3.15 ఎకరాల భూమి ని స్వచ్ఛందంగా సరెండేర్ చేశారు.

## అష్టోత్తర శత కలశములతో అభిషేకం



**కోరుట్ల మార్చి 18 ప్రజజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీమన్నా రాయణ స్వామికి అష్టోత్తర శత (108) కలశములతో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీ రామాచార్యుల వైదిక నిర్వహణలో ప్రత్యేక అభిషేక కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞచార్యులు సముద్రాల శ్రీరామా చార్యులు మాట్లాడుతూ మంగళవారం నిర్వహించబోయే కళ్యాణం సంద ర్భంగా ఇట్టి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతా చార్యులు, బాలాజీ స్వామి, వరుణ్, వాసుదేవాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పెరంబదూరి శ్రీనివాసాచార్యులు, మర్రిపల్లి రంగాచార్యులు, ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, అన్నం అనిల్, ముత్యాల గంగాధర్, ఉప్పులూరి రాఘవులు, పడాల వెంకటేశ్వరరావు, పడాల నారాయణ గౌడ్, చిలుక గంగాధర్, సత్యనారాయణ గౌడ్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన



**కోరుట్ల ,మార్చి 18 ప్రజాజ్యోతి ప్రతినిధి:** స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మంగళవారం కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి.రామకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో, పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని కోరారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందని, పొడి చెత్తను డి.ఆర్.సి.సి సెంటర్ కు తరలిస్తామని తెలిపారు. కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలుగా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఆశోక్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.